# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 28 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 28-4 -2025 | వెల : .రూ. 5.00




## జమ్ముకశ్మీర్ పురోగతిని చూసి ఓర్వలేక ఉగ్రదాడి

- ప్రతి భారతీయుడి రక్తం మరుగుతోంది..
- పహల్గాం ఉగ్రదాడిపై ప్రధాని మోదీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఈ నెల 22న పహల్గామ్ లో ఉగ్రవాదులు జరిపిన నరమేథం యావత్ భారతదేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆ హేయమైన దాడితో ఇప్పుడు ప్రతి భారతీయుడి రక్తం మరుగుతోందని చెప్పారు. ఆ దాడికి కఠినాతికఠినంగా బదులు తీర్చుకుని తీరుతామని ప్రధాని స్పష్టం చేశారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఆలిండియా రేడియోలో మాట్లాడిన ప్రధాని.. పహల్గాం ఉగ్రదాడిపై తీవ్రంగా

-మిగతా 2లో

## తెలంగాణ నెంబర్ వన్ విలన్
# కాంగ్రెస్సే

కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు బోల్తా పడ్డారు.

- ఆనాడు కాంగ్రెస్ వాళ్లు పదవులు కోసం నాటకాలాడారు
- ఏపీ సీఎం చంద్రబాబు ఆనాడు తెలంగాణ పదం ఎత్తకుండా చేశారు
- కాంగ్రెస్ పార్టీ 420 అబద్ధపు హామీలు ఇచ్చింది
- తెలంగాణ ఇవ్వకుండా 14 ఏళ్ల పాటు వేధించారు
- ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపేయండి..
- వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ విమర్శించారు

హైదరాబాద్ఏప్రిల్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ రాష్ట్రానికి నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. ఆనాడు కాంగ్రెస్ వాళ్లు పదవులు కోసం నాటకాలాడారని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చి ఏడాదైంది.. మాయరోగం వచ్చినట్లయిందని వ్యంగ్యంగా అన్నారు. గోల్‌మాల్ చేయడంలో కాంగ్రెస్‌ను మించినోడు లేదని అన్నారు. అబద్ధాలు చెప్పడంలో కాంగ్రెస్‌ను

-మిగతా 2లో








## తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీ

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్ఏప్రిల్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావును ప్రభుత్వం నియమించింది. శాంతికుమారి ఈ నెల 30న పదవీ విరమణ చేయనుండడంతో ఆమె.. స్థానంలో రామకృష్ణారావుకు బాధ్యతలు

-మిగతా 2లో



## యుద్ధానికి మేం రెడీ

రక్షణమంత్రితో సిడిఎస్ భేటీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆదివారం కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ భేటీ అయ్యారు. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భద్రతా దళాలు తీసుకుంటున్న చర్యలు, సరిహద్దులో ప్రస్తుత పరిస్థితుల గురించి చర్చించినట్లు తెలిసింది. మరోవైపు బిఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జిత్ సింగ్ చౌధరీ కూడా నార్త్ బ్లాక్‌కు చేరుకున్నారు. ఈ వరుస భేటీలకు ప్రాధాన్యం

-మిగతా 2లో



## కాసుల వేటలో అధికారుల
# మాయాజాలం


### వాహనాల అద్దె పేరుతో దారి మల్లుతున్న ప్రజాధనం.

- అద్దె వాహనాలకు బదులు సొంత వాహనాల వినియోగం
- ప్రభుత్వ లక్ష్యానికి, ఖజానాకు గండికొడుతున్న అవినీతి అధికారులు.
- కానరాని విజిలెన్స్, ట్రెజరీ మరియు ఆడిట్ శాఖ అధికారుల నియంత్రణ.

హైదరాబాద్, ఏప్రిల్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)

అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వీలుగా, సుదీర్ఘ ప్రయాణాలలో అధికారుల విలువైన సమయం వృధా కాకుండా అధిక పని ఉత్పాదకతను రాబట్టేందుకు వీలుగా ప్రభుత్వం వివిధ మండల డివిజన్ మరియు జిల్లా స్థాయిలోని అధికారులకు వాహన భత్యం సదుపాయం కల్పించింది. ప్రభుత్వం తరపున సొంతంగా వాహనాల కొనుగోలు చేపట్టడం ఖర్చుతో కూడుకుని ఉండటంతో పాటుగా సమయానుసారంగా క్రమం తప్పకుండా వాటి యాజమాన్యం కొరకు అధిక మొత్తంలో డబ్బులు వెచ్చించాల్సి రావడం వల్ల ప్రభుత్వాలు సొంత వాహనాల కంటే కూడా అద్దె వాహనాల వినియోగానికే సుముఖత వ్యక్తం చేస్తుంటాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో అద్దె వాహనాల వినియోగం వల్ల నిరుద్యోగులైన యువతకు ఉపాధి కల్పించడం ప్రభుత్వం యొక్క రెండవ ఉద్దేశంగా ఉంది. కానీ కొంత మంది అవినీతి అధికారులు కనీసం ఒక్క రోజు కూడా

-మిగతా 6 లో





కాల్పుల విరమణకు
## కేంద్రాన్ని ఒప్పించండి

రేవంత్ ను కోరిన శాంతి చర్చల కమిటీ

హైదరాబాద్ ఏప్రిల్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని రేవంత్ రెడ్డికి శాంతి చర్చల కమిటీ నేతలు విజ్ఞప్తి చేశారు కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని సీఎంను కోరారు ఈ మేరకు శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ సీఎంకు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన తీవ్ర రేవంత్ రెడ్డి నక్సలీజాన్ని తమ ప్రభుత్వం సామాజిక కోణంలోనే పరిగణించిందని చెప్పారు. గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపిన అనుభవం

-మిగతా 2లో



## స్వల్పకాలిక వీసాదార్లకు ముగిసిన గడవు

- పాకిస్తాన్‌కు తిరిగివెళ్లిన 537 మంది
- వెళ్లకపోతే మూడేళ్ల జైలు, రూ.3 లక్షల జరిమానా!

న్యూఢిల్లీ ఏప్రిల్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాద దాడి నేపథ్యంలో పాకిస్తాన్‌తో సరిహద్దును మూసివేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం స్వల్పకాలిక వీసాలున్న వారికి కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు ఈ నెల 27 (ఆదివారం)తో ముగిసింది.

-మిగతా 2లో

# తెలంగాణ రాష్ట్రానికి నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్సే

(మొదటి తరువాయి)

మించినోడు లేడని పేర్కొన్నారు. ఉన్న గాంధీలు.. లేని గాంధీలు.. డూప్లికేటు గాంధీలు వచ్చి హామీలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. పెన్షన్లు ఇద్దరికి ఇస్తామని హామీ ఇచ్చి ఏం చేశారు?.. దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తామన్నారు.. ఇచ్చారా?.. విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్నారు.. ఇచ్చారా?.. విద్యార్థులకు రూ.5 లక్షల గ్యారెంటీ కార్డు ఇస్తామన్నారు.. ఇచ్చారా?.. ప్రతి పంటకు బోనస్ ఇస్తామన్నారు.. ఇచ్చారా?.. 420 అబద్ధపు హామీలు ఇచ్చారు..కళ్యాణలక్ష్మి రూ.లక్ష సహా తులం బంగారం ఇస్తామన్నారు.. ఇచ్చారా? సిగ్గు లేకుండా ప్రజలకు బాండ్ పేపర్ రాసి ఇచ్చారన్నారు. తెలంగాణలోని అన్ని దేవుళ్లపై ఒట్టు వేశారు.. ఏమైనా చేశారా?..మహిళలకు ఉచిత బస్సు.. జుట్లు పట్లుకుని కొట్టుకునేందుకు పనికొచ్చిందంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేసీఆర్ తనదైన ప్రశ్నలను సంధించారు. బీఆర్ఎస్‌పై అడ్డదిడ్డమైన మాటలు మాట్లాడుతూ.. చేయాల్సిన పనులు చేయట్లేదని.. కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు బోల్తా పడ్డారన్నారు.బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు ఆనాడు తెలంగాణ పదం ఎత్తకుండా చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలు చేశామని చెప్పారు. తెలంగాణ ఇవ్వకుండా 14 ఏళ్ల పాటు వేధించారని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం కోసం కాంగ్రెస్ పార్టీ మెడలు వంచేందుకు కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేశానని కేసీఆర్ పేర్కొన్నారు.రాష్ట్రంలో మంత్రి పదవులకు సైతం రాజీనామాలు చేశామన్నారు. దేశంలో ఉన్న అనేక పార్టీలను సైతం కూడగట్టామని తెలిపారు.ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీ గొంతు పట్టుకున్నామని చెప్పారు. విధిలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ దిగి వచ్చి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిందన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత.. రాష్ట్రాన్ని బాగు చేసేందుకు నడుం బిగించామని.. అందులోభాగం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేశాన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కొత్తగా కట్టుకున్నామని.. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలు సైతం చేపట్టామని వివరించారు. రైతులను కడుపులో పెట్టుకుని చూసుకున్నామని గుర్తు చేశారు. దేశంలోనే ఎక్కడా లేని రైతుబంధు అమలు చేశామన్నారు. తెలంగాణ వస్తే కరెంట్ రాదన్నారు.. కానీ ప్రత్యేక రాష్ట్రంలో అద్భుతంగా ఉచిత కరెంట్ అందించామని కేసీఆర్ పేర్కొన్నారు. అద్భుతమైన తెలంగాణను నిర్మించుకుంటూ వచ్చామని.. తెలంగాణ రాక ముందు రైతులను పట్టించుకునే నాథుడే లేడన్నారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా రైతుల దగ్గర ధాన్యం సేకరించామని చెప్పారు. ఎవరు అడగకపోయినా తెలంగాణ చెరువుల్లో చేపలు పెంచామన్నారు. లక్షలాది గొర్రెలు పంపిణీ చేశామని చెప్పారు. ఎప్పుడూ లేని విధంగా పారిశ్రామిక రంగం అభివృద్ధి జరిగిందని చెప్పుకొచ్చారు. ఐటీ రంగంలో 7 లక్షల మందికి కొత్తగా ఉద్యోగాలు వచ్చాయని.. అలాగే రాష్ట్రంలో తెలంగాణలో 3 నుంచి 33 మెడికల్ కాలేజీకు పెంచామని వివరించారు.

**ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపేయండి..**

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపేసి.. నక్సలైట్లతో చర్చలు జరపాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ డిమాండ్ చేశారు. మిలటరీ ఉందని చెప్పి యువకులను, గిరిజనులను ఊచకోత కోయడం సరికాదన్నారు కేసీఆర్.ఇవాళ కేంద్ర ప్రభుత్వం కగార్ అనే ఆపరేషన్ పేరు మీద ఛత్తీస్‌గఢ్ యువకులను గిరిజనులను ఊచకోత కోస్తున్నరు.. ధర్మం కాదు అది. ఇవాళ ఏమవుతున్నది.. ఇవాళ ప్రభుత్వం దగ్గరకు వచ్చి చర్చలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని నక్సలైట్లు ప్రతిపాదన పెడుతున్నరు. ఈ సందర్భంగా నేను కోరుతున్నా.. కేంద్ర ప్రభుత్వాన్ని. బలమున్నది అని సంపుకుంట పోవుడు కాదు.. అది ప్రజాస్వామ్యం కాదు.. ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపేయండి. నక్సలైట్లను పిలిచి డెమోక్రాటిక్ స్పేస్ ఇచ్చి చర్చలు జరపండి. వాళ్లు ఏం మాట్లాడుతారో చూడండి. అది కూడా నల్లనా తెల్లనా దేశం ముందుకు రాని. కానీ అట్ల కాదు మొత్తం ఏరిపారేస్తాం.. కోసిపారేస్తాం.. నరికిపారేస్తాం అంటే.. మిలటరీ మీ దగ్గరున్నది కొడుతరు. కానీ ప్రజాస్వామ్యం అనిపించుకోదు. ఈ మాట మీద ఢిల్లీకి ఉత్తరం పంపిద్దాం.. మీ అందరి చప్పట్లతో కేంద్రానికి పంపుదాం అని కేసీఆర్ పేర్కొన్నారు.

# తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీ

(మొదటి తరువాయి)

అప్పగించింది. గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్‌గా శశాంక్ గోయల్‌ను నియమించింది. ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవోగా జయేశ్ రంజన్, పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా సంజయ్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించిందిఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రెటరీగా స్మితా సబర్వాల్, కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా దాన కిశోర్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్ఎండీఏ వెలుపల) టీకే శ్రీదేవి, పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శిగా (హెచ్ఎండీఏ పరిధి) ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్‌ను నియమించింది. ఫ్యూచర్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా కే శశాంక, జెన్‌కో సీఎండీగా ఎస్ హరీశ్, రాష్ట్ర మానవహక్కుల కమిషనర్ సెక్రటరీ-సీఈవోగా నిఖిల, ఆరోగ్యం-కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా సంగీత సత్యనారాయణ, దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట దేవస్థానం ఈవోగా ఎస్ వెంకటరావు, సెర్ప్ అదనపు సీఈవోగా పీ కాత్యాయనీదేవి, ఇండస్ట్రీ-ఇన్వెస్ట్‌మెంట్ సెల్ అదనపు సీఈవోగా ఈవీ నర్సింహారెడ్డికి బాధ్యతలు అప్పగించింది. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవ్‌రావు, టీజీఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఫణీంద్రారెడ్డి, పంచాయతీరాజ్ - గ్రామీణాభివృద్ధిశాఖ జాయింట్ కమిషనర్‌గా కథివరన్, హైదరాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా విద్యాసాగర్, పీ ఉపేంద్రారెడ్డి (నాన్‌కేడర్)ని హెచ్ఎండీఏ సెక్రెటరీగా నియమిస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.




# ఉగ్రదాడి తర్వాత పహల్గామ్‌లో మళ్లీ సందడి..
# పెరిగిన పర్యాటకుల తాకిడి

శ్రీనగర్ ఏప్రిల్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది మరణించిన జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో తిరిగి సందడి నెలకొన్నది. ఉగ్రదాడి జరిగిన ఐదు రోజుల తర్వాత పర్యాటకుల తాకిడి పెరిగింది. వేసవిలో కశ్మీర్ అందాలను ఆస్వాదించేందుకు టూరిస్టులు మళ్లీ పహల్గామ్ బాటపట్టారు. ఆదివారం విదేశీయులతోపాటు దేశంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన టూరిస్టులతో 'లిటిల్ స్విట్జర్లాండ్'గా పేరొందిన ఈ ప్రాంతం కళకళలాడింది. అయితే ఉగ్రదాడి జరిగిన బైసరన్ గడ్డి మైదానం ప్రాంతాన్ని మూసివేశారు.కాగా, ఉగ్రదాడి తర్వాత పహల్గామ్‌ను సందర్శించిన టూరిస్టుల్లో ఎలాంటి భయం కనిపించలేదు. ఉగ్రదాడుల వంటివి ఎక్కడైనా జరిగే అవకాశం ఉందని కొందరు తెలిపారు. 'ఆ సంఘటన ముగిసిపోయిందని మేం భావిస్తున్నాం. అందుకే ఇక్కడకు రావాలని నిర్ణయించాం' అని చెప్పారు. ట్రావెల్ ఏజెంట్లు, టూర్ గ్రూప్ మద్దతు ఉన్నందున తాము భయపడటం లేదని మహారాష్ట్రకు చెందిన ఒక బృందం తెలిపింది. 'మనం భయపడాల్సిన పనిలేదు. ఏం జరుగాలో అది జరుగుతుంది' అని ఆ గ్రూప్‌లోని ఒకరు అన్నారు. మరోవైపు సుందర కశ్మీర్‌ను తాను పదోసారి సందర్శిస్తున్నట్లు క్రొయేషియాకు చెందిన టూరిస్ట్ తెలిపాడు. ప్రతిసారీ చాలా అద్భుతంగా కనిపిస్తుందని చెప్పాడు. 'నేను పూర్తిగా సురక్షితంగా ఉన్నాను. ఇక్కడ ఏ సమస్య లేదు. ప్రతిచోటా ప్రజలు పలుకరిస్తున్నారు. ఎవరిలో ఎలాంటి భయం లేదు' అని అన్నాడు. 'మీరు భయపడితే ఇంట్లోనే ఉండవచ్చు. కానీ అక్కడ కూడా అది జరగవచ్చు. ఇది (ఉగ్రదాడి) ఐరోపాలోనూ జరుగుతుంది. ఇది ప్రతిచోటా జరుగుతుంది. ప్రపంచంలో ఎక్కడా కూడా పూర్తిగా సురక్షితమైన ప్రదేశం లేదు' అని మరో విదేశీ టూరిస్ట్ పేర్కొన్నాడు.



# జమ్ముకశ్మీర్ పురోగతిని చూసి ఓర్వలేక ఉగ్రదాడితత

(మొదటి తరువాయి)

స్పందించారు.పహల్గాం ఉగ్రదాడి తనను ఎంతగానో కలచి వేసిందని, ప్రతి భారతీయుడు ఈ దారుణాన్ని మర్చిపోలేకపోతున్నాడని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. జమ్ముకశ్మీర్ పురోగతిని చూసి ఓర్వలేక ఉగ్రవాదులు ఇలాంటి పిరికి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పహల్గాం పర్యాటకంగా అభివృద్ధి చెందడాన్ని సహించలేక అమాయకులపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పహల్గాం ఉగ్రదాడి బాధితులకు న్యాయం జరిగేలా తాము చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. జమ్ముకశ్మీర్‌లో గత కొన్నాళ్లుగా శాంతి, సామరస్యం నెలకొన్నాయని, ఆ పరిస్థితిని చెడగొట్టడానికే ఉగ్రవాదులు దాడులకు పాల్పడుతున్నారని ప్రధాని ఆరోపించారు. జమ్ముకశ్మీర్ ప్రశాంతంగా ఉండటం ఉగ్రవాదులకు, వాళ్లను పెంచిపోషిస్తున్న వాళ్లకు ఇష్టం లేదని అన్నారు.

# కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించండి

(మొదటి తరువాయి)

సీనియర్ నేత రెడ్డికి ఉంది.. ఈ అంశంపై సీనియర్ నేత జానారెడ్డి సలహాలు సూచనలు మంత్రులతో చర్చించి ఒక నిర్ణయానికి తీసుకుంటామని తెలిపారు. సీఎంను కలిసిన శాంతి చర్చల కమిటీలో కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ కాని దుర్గ ప్రసాద్ తదితరులు ఉన్నారు ముఖ్యమంత్రిని కోరారు శాంతి చర్చిలో కమిటీ నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు

# యుద్ధానికి మేం రెడీ

(మొదటి తరువాయి)



సంతరించుకుంది. కాగా పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాలపై భారత ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమిస్తోందని సంబంధిత అధికారులు తెలిపారు. ఇదే సమయంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘిస్తోందని, నియంత్రణ రేఖ వెంట దాడులకు పాల్పడుతోందని, పాక్ చర్యలను భారత సైన్యం దీటుగా తిప్పికొడుతోందని కూడా కథనాలు వెలువడుతున్నాయి. ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పారామిలిటరీ, సైన్యానికి ఇచ్చిన సెలవులు రద్దు చేసి, వెంటనే తిరిగి రావాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అటు జమ్మూ కశ్మీర్‌లోనూ భారీగా సైన్యాన్ని మోహరించారు.

## స్వల్పకాలిక వీసాదార్లకు ముగిసిన గడువు

(మొదటి తరువాయి)



దీంతో ఇప్పటివరకు 537 మంది పాక్ జాతీయులు అట్టారీ-వాఘా సరిహద్దు మార్గంలో పాక్ వెళ్లిపోయినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. వీరిలో తొమ్మిది మంది దౌత్యవేత్తలు, అధికారులు ఉన్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఈ నెల 24 నుంచి భారత్‌లో ఉన్న పాకిస్థానీయులు దేశం వీడటం ప్రారంభించారు. తొలి మూడు రోజుల్లో పరిమిత సంఖ్యలో వెళ్లిపోగా.. ఆదివారం ఒక్కరోజే 287 మంది పాక్ జాతీయులు వెళ్లిపోయారు. కొంతమంది ఎయిర్‌పోర్టుల ద్వారా వెళ్లే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. అయితే, పాకిస్థాన్‌కు నేరుగా విమాన సర్వీసులు లేనందున ఇతర దేశాలకు వెళ్లి.. అక్కడ నుంచి పాక్‌కు వెళ్లిపోయి ఉండవచ్చని సరిహద్దులో ఉన్న ప్రొటోకాల్ అధికారులు వెల్లడించారు. అయితే అట్టారీ సరిహద్దు ద్వారా 850 మంది భారతీయులు పాకిస్థాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చినట్లు చెప్పారు.

**వెళ్లకపోతే మూడేళ్ల జైలు, రూ.3 లక్షల జరిమానా!**

స్వల్పకాలిక 'సార్క్' వీసాదారులకు ఈ నెల 26నే గడువు ముగిసింది. మెడికల్ వీసాలు ఉన్నవారికి ఈ నెల 29 వరకు ఉంది. ఇక వీసా ఆన్ అరైవల్, బిజినెస్, ఫిల్మ్, జర్నలిస్ట్, ట్రాన్సిట్, స్టూడెంట్, విజిటర్ తదితర 12 విభాగాల వీసాదారులకు ఈ నెల 27 ఆదివారంతో గడువు ముగిసింది.

కేంద్ర ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో ఉన్న పాకిస్థానీయులందర్నీ గుర్తించామని, వారిని తిరిగి పంపించేందుకు ఏర్పాట్లు చేశామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ వెల్లడించారు. మీడియాలో వస్తున్నట్లుగా ఎవ్వరూ తప్పిపోలేదన్నారు. రాష్ట్రంలో 5050 మంది పాక్ జాతీయులు ఉండగా.. వారిలో స్వల్పకాలిక వీసాతో వచ్చిన వెయ్యి మందిని వెళ్లిపోవాలని చెప్పామన్నారు.

తెలంగాణలో 208 మంది పాక్ జాతీయులు ఉండగా.. వారిలో 156 మంది దీర్ఘకాలిక, 13 మంది స్వల్పకాలిక వీసాలు కలిగి ఉన్నారని డీజీపీ జితేందర్ వెల్లడించారు. మరో 39 మంది వైద్య, బిజినెస్ వీసాలపై వచ్చారని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో 228 మంది ఉండగా.. వారంతా ఇప్పటికే వెళ్లిపోయినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఏప్రిల్ 30లోగా పాక్ జాతీయులను వెనక్కి పంపించే ప్రక్రియను పూర్తిచేస్తామని ఉత్తరప్రదేశ్ డిజిపి వెల్లడించారు.

కేరళలో 104 మందికిగాను 99 మంది దీర్ఘకాలిక వీసా కలిగి ఉన్నారని, మిగతా ఐదుగురు టూరిస్టు లేదా మెడికల్ వీసా ఉన్నవారు ఇప్పటికే దేశం విడిచి వెళ్లారని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.


## 2025 ఏప్రిల్ 28, సోమవారం -తెలుగు



పంచాంగం
మాసం- పక్షం
మాసం: వైశాఖమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
ప్రతిపద: రాత్రి 1:01 AM వరకు
ద్వితీయ: రాత్రి 9:11 PM వరకు
అనంతరం తృతీయ ప్రారంభం
నక్షత్రం
భరణి: రాత్రి 9:37 PM వరకు
అనంతరం కృత్తిక
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:55 AM
సూర్యాస్తమయం: సాయంత్రం 6:31 PM
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: ఉదయం 5:56 AM
చంద్రాస్తమయం: సాయంత్రం 7:19 PM
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:18 AM నుండి 5:06 AM వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:48 AM నుండి 12:38 PM వరకు
అమృతకాలం: సాయంత్రం 5:24 PM నుండి 6:48 PM వరకు
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 7:30 AM నుండి 9:04 AM వరకు
యమగండం: ఉదయం 10:39 AM నుండి 12:13 PM వరకు
దుర్ముహూర్తం:
మధ్యాహ్నం 12:38 PM నుండి 1:29 PM వరకు
సాయంత్రం 3:10 PM నుండి 4:00 PM వరకు
వర్జ్యం: ఉదయం 9:01 AM నుండి 10:25 AM వరకు

# వరంగల్ రజోత్సవ సభకు భారీగా తరలిన గులాబీ శ్రేణులు







కడ్తాల్, ఏప్రిల్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ 25 వ, ఆవిర్భావ భారీ బహిరంగ సభకు కడ్తాల్ మండలం నుండి వందలాది వాహనాలు, గులాబి జండాలతో ర్యాలీగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ అధ్వర్యంలో కార్లతో పాటు, ఆర్టీసీ అద్దె బస్సులతో భారీగా ఆదివారం ఉదయం కడ్తాల్ పట్టణం నుండి వాహనాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణిలు ఊరేగింపుగా వాహనాల ర్యాలీ ప్రారంభమైంది. పార్టీ జెండాని ఎగరవేసి కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గులాబీ దండుగా వందలాది వాహనాల్లో చలో వరంగల్ అంటూ నినాదాలు, వాహనాలతో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కంబాలపల్లి పరమేష్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, మాజీ సర్పంచులు లక్ష్మి నరసింహ రెడ్డి, తులసి రామ్ నాయక్, నరసింహ గౌడ్, కడారి రామకృష్ణ నాయకులు గంపా శ్రీను, చారి, లయక్ అలీ, గోపాల్, పలువురు నాయకులు, కార్యకర్తలు మహిళలు వందల సంఖ్యలో చలో వరంగల్ రజోత్సవ సభకు బయలుదేరారు.

## భారతీయ జనతా పార్టీ మంచాల మండల సమావేశం విజయవంతం




మంచాల, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భారతీయ జనతా పార్టీ మంచాల మండల పార్టీ సమావేశం మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 121వ మాన్‌కీ బాత్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని నాయకులు కలిసి వీక్షించారు. నూతన మండల స్థాయి కమిటీల ఏర్పాటుపై చర్చలు జరిపారు. ఈ కమిటీల పర్యవేక్షణకు జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి మరియు రాష్ట్ర నాయకుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వింజమూరి వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దన్నే బాషయ్య, మారమోని శ్రీశైలం, జిల్లా నాయకులు పాండాల జంగయ్య గౌడ్, పొడిశెట్టి ప్రకాష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చివిరాల పాండు, మహిళ నాయకురాలు జయశ్రీ, వివిధ గ్రామాల సీనియర్ నాయకులు మెండు వెంకట్ రెడ్డి, సత్తి రెడ్డి, జిలమోని వెంకటేష్, ముత్యం రెడ్డి, శేఖర్ రెడ్డి, గంట నర్సింహ్మ రెడ్డి, పెద్దిరెడ్డి యాదగిరి రెడ్డి, సిద్దన్న వెంకట్ రెడ్డి, డాక్టర్ మాంగ్య, యువ నాయకులు బండి రాజు గౌడ్, ముక్కంలా ఐలయ్య, సురేష్, సూరపల్లి శ్రీను, యాదవ్, పూర్ణ చంద్, వినోద్, హన్మంత్, దేవరాం, లక్ష్మీపతి, సుంకరి మహేష్, జగదీశ్, జంగయ్య మరియు మంచాల గ్రామ యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ కు కదిలిన గులాబీ దండు

-మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళిన గులాబీ శ్రేణులు

-60 బస్సులు, 310 కార్లలో వరంగల్ సభకుకు వెళ్లిన పార్టీ కార్యకర్తలు, నాయకులు



షాద్ నగర్, ఏప్రిల్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
వరంగల్ కు నియోజకవర్గ దండు కదిలింది. మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు,నాయకులు, అభిమానులు వరంగల్ సభకు బారులు తీరారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవల్లో భాగంగా వరంగల్ ఎల్కుర్తిలో నిర్వహిస్తున్న సభకు నియోజకవర్గం నుంచి వేలాది మంది కార్యకర్తలు తరలి వెళ్లారని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. 60 ప్రత్యేక బస్సుల్లో, 310 కార్లలో తోపాటు ఇతర వాహనాలలో గులాబీ శ్రేణులు సభకు వెళ్లారని చెప్పారు. ఊహించని స్థాయిలో స్వచ్ఛందంగా పార్టీ అభిమానులు, కెసిఆర్ అభిమానులు సభకు తరలిరావడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. కేశంపేట, కొందుర్గు, చౌదరి గూడెం, కొత్తూరు, నందిగామ, ఫారుక్ నగర్ మండలాలలోని ప్రతి పల్లె నుంచి కార్యకర్తలు సభకు తరలివచ్చారని, రజతోత్సవ సభ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని మరోమారు నిలిపే విధంగా నిలుస్తుందని చెప్పారు. సభకు తరలి వెళ్లిన వారిలో అన్ని గ్రామాల కార్యకర్తలు,నాయకులు, అభిమానులు ఉన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్, ఏప్రిల్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు షాద్ నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ముష్కర్ల దాడి అమానుషం

–గణేష్ వాకింగ్ గ్రూప్ అధ్యక్షులు వెంకటయ్య



వనపర్తి ఏప్రిల్ 27 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):
జమ్ము కాశ్మీర్లోని పహాల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదులదాడి దారుణమైన చర్య అని, ప్రజల్లో భయాందోళనలు సృష్టించడానికి పిరికిబందలు చేసేచర్య అని వనపర్తి పట్టణ గణేష్ వాకింగ్ గ్రూప్ అధ్యక్షుడు గోనూరు వెంకటయ్య అన్నారు. ముష్కర్ల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు మద్దతుగా ఆదివారము గణేష్ వాకింగ్ గ్రూప్, బాలాజీ వాకింగ్ టీం సభ్యుల ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలో రాజుచౌరస్తా నుండి గాంధీ చౌక్,న్యూ బస్టాండ్ మీదుగా నిరసన తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గోనూరు వెంకటయ్య, కలకొండ శ్రీనివాసులు, కొండ గోపాల్ రెడ్డి, ఎం సుదర్శన్ రెడ్డి,మానాజీపేట సుధాకర్ రెడ్డి, కృష్ణమూర్తి,సురవరం వైకుంఠ రెడ్డి, జానకి రాములు సాగర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## గుండాల గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ



వెల్దండ, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కాశ్మీర్‌లోని పహాల్గంలో జరిగిన ఉగ్రవాద దాడిలో టూరిస్టులపై జరిపిన కాల్పుల్లో మరణించిన ప్రజల ఆత్మకు శాంతి కలగాలని గుండాల గ్రామంలో కొవ్వొత్తుల నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, జంగయ్య, రాకేష్ రెడ్డి, బాలకృష్ణ యాదవ్, ఆంజనేయులు, మల్లేష్, జగన్, పరమేష్, శ్రీకాంత్, వెంకటయ్య, సురేష్, చలపతి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కె.సి.ఆర్ పిలుపుకు తరలి వెళ్లిన వనపర్తి బి.ఆర్.ఎస్ శ్రేణులు



వనపర్తి,ఏప్రిల్ 27 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):
మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వములో ఉత్సాహంగా కదం తొక్కి వేలాదిగా బి.ఆర్.ఎస్ శ్రేణులు కదలివెళ్ళాయి. జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపార్టీ జెండా ఆవిష్కరించి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల.అశోక్ మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రలో రజతోత్సవ సభ చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఈ సభతో వార్ వన్ సైడ్ అన్నటుగా బి.ఆర్.ఎస్ వైపు ప్రజలు అందగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కుట్రలు, కుతంత్రాల వల్ల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పతనం కావడం ఖాయమని అన్నారు. కె.సి.ఆర్ దిశా నిర్దేశం కోసం తెలంగాణ ప్రజలే కాక యావత్తు భారతదేశ ప్రజలు ఎదురుచూస్తున్నారని బి.ఆర్.ఎస్ సభల నిర్వహణలో తన రికార్డ్ తనే బ్రద్దలుకొట్టుకొని చరిత్రలో కొత్త రికార్డ్ సృష్టిస్తుందని అన్నారు.

## 139 వ మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

- సిఐటియుసి జిల్లా అధ్యక్షుడు శ్రీహరి




వనపర్తి,ఏప్రిల్ 27( నీలగిరి ఎక్స్‌ప్రెస్):
139 వ మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ సిపిఐ కార్యాలయం ముందు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి మాట్లాడుతూ కార్మికులు కర్షకులు మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎంతోమంది ప్రాణ త్యాగాలతో కార్మిక హక్కులను సాధించుకున్న సందర్భంగా మేడే ఉత్సవాలను జరుపుకుంటామన్నారు కార్మికుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మికుల హక్కులను ఈ ప్రభుత్వాలు కాలరాస్తూ నాలుగు లేబర్ కోట్లుగా విభజించి కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే కార్మికులు అందరూ ఏకమై కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ఏఐటియుసి నాయకులు రమేష్ ఎర్రకురుమయ్య చిన్న కురుమయ్య గంధం శ్రీనివాసులు వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక

సోమవారం 28 ఏప్రిల్ 2025

## బీఆర్ఎస్ పార్టీ లేకుండా తెలంగాణను ఊహించలేం

– వర్ధూరు గ్రామ శాఖ అధ్యక్షులు కాదురి శ్రీనివాస్



**మోటకొండూరు,ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని సాధించిన పార్టీ బీఆర్ఎస్ అని వర్ధూరు గ్రామ శాఖ అధ్యక్షులు కాదురి శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వర్ధూరు బస్టాండ్ ఆవరణలో పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాదు, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను సంరక్షించింది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. పదేండ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపి దేశానికి దిక్సూచిగా నిలిపింది బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాగాని రామదాసు గౌడ్ , నాయకులు మేకల మాధవ రెడ్డి, కొల్తూరి అశోక్ , అడేపు ప్రశాంత్ , కర్రె శ్రీను, ఆడేపు శ్రీధర్, గువ్వ ఎల్లయ్య, గువ్వ పరశురాములు, బోట్ల అశోక్,జనగాం బాలయ్య,పల్లె గణేష్ తదితరులు పాల్గొన్నారు.


## వాటర్ ప్లాంట్ మరమ్మతులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం

– రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యేల్లంల సంజీవ రెడ్డి



**ఆత్మకూరు ఏం ఏప్రిల్ 27 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
ఆత్మకూరు ఎం మండల కేంద్రం లోని ఇంద్రానగర్ కాలనీలోని ప్రజల దాహార్తి తీర్చేందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యేల్లంల సంజీవ రెడ్డి వారి ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ఇటీవల పలు మార్లు మరమ్మతులకు రావడంతో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ కలిసి వాటర్ ప్లాంట్ దాత యేల్లంల సంజీవరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సంజీవ రెడ్డి స్పందించి లక్ష రూపాయల విలువైన సామాగ్రి ఇవ్వడంతో మరమ్మతు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల స్థానికులు సంజీవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్ ,నాయకులు ఉగ్గే నరేష్, ఎలిమినేటి మురళీకృష్ణ, నోముల కృష్ణమూర్తి గుండేగాని కిరణ్, లోడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణను పరామర్శించిన బెల్లయ్య నాయక్



**అచ్చంపేట, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అచ్చంపేట ఎమ్మెల్యే మరియు డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను మర్యాదపూర్వకంగా పరామర్శించారు. సర్జరీ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న వంశీకృష్ణను పరామర్శిస్తూ, ఆయన ఆరోగ్య పరిస్థితిని వివరంగా అడిగి తెలుసుకున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

అలనాటి జ్ఞాపకాలను నెమరేసుకున్న పూర్వ విద్యార్థులు.

**మహేశ్వరం, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జడ్పీహెచ్ఎస్ మహేశ్వరం 2004 -2025 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం మహేశ్వరంలోని సన్ లైట్ ఫామ్ హౌస్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. 20 సంవత్సరాల అనంతరం విద్యార్థులు ఒకరినొకరు కలుసుకొని సంతోష పడ్డారు. అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఉత్సాహబరితంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం. పట్టాభి రామారావు, సంపత్, భాస్కర్, రాందాస్, సుభద్ర దేవి, జ్యోతి పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కల్వకుర్తి బెక్కెర గ్రామంలో జై బాపు, జై భీమ్ పాదయాత్ర




**కల్వకుర్తి, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బెక్కెర గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను ఏఐసీసీ పిలుపు మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల ప్రకారం నిర్వహించారు. కల్వకుర్తి కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం, గాంధీ శాంతి సందేశాలను ప్రజలకు చేరవేయడమే లక్ష్యమని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు కరపత్రాలు పంపిణీ చేశారు. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు సన్నబియ్యం పంపిణీ, యువత కోసం రాజీవ్ వికాస పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బాల్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు దళపతి గౌడ్, బీసీ బాలరాజ్, మావిళ్ళపల్లి వంశీ భరత్ రెడ్డి, బండి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటకి తీయటం కోసం, నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ సంప్రదించండి.
అన్ని వేళాల మీతో పాటు ఉంటుంది.
ఈమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

## ఉగ్రవాదుల దాడులను ముక్తకంఠంతో ఖండించండి.

సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్.




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాశ్మీర్ పేహాల్గాంలో పాక్ ఉగ్రవాదులు జరిపిన దాడులను ఖండిస్తూ, దాడిలో అమరులైన వారికి సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్నటువంటి ఉగ్రవాద చర్యల వల్ల ఉగ్రవాదులు కాశ్మీర్లోని పెహల్గాంలో సృష్టించిన మారణ హోమం క్షమించరాదని భారతదేశం లోని అన్ని రాజకీయ పార్టీలు ఈ చర్యలను ఖండించాలని, యూనియన్ ప్రభుత్వం ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా వారిని తుదముట్టించాలని డిమాండ్ చేస్తూ ఉగ్రవాద కాల్పులలో అమరులైన వారికి సిపిఐ తరపున నివాళు లు అర్పిస్తున్నామని, ఇలాంటి ఘటన భవిష్యత్తులో పునరావృతం కాకుండా బిజెపి అలాగే దేశ ప్రధాని, హోం మంత్రి సభలలో మైకుల ముందు గట్టిగా మాట్లాడడమే కాకుండా చేతలలో చూపెట్టాలని ఈ దుశ్చర్య ముమ్మాటికి భద్రత లోపాన్ని సూచిస్తుందని ఇప్పటికైనా బిజెపి నాయకులు మత రాజకీయాన్ని పక్కనపెట్టి దేశసార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని, సైనికుల కొరతను తీర్చి సైనికుల సంఖ్యను పెంచాలని, భారతదేశ ప్రజలందరూ ఐక్యంగా ఉండి ఈ ఉగ్రదాడులను ఖండించాలని, కేంద్ర ప్రభుత్వం ఇలాంటి దాడులు పునారోవృతం కాకుండా స్పష్టమైన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాశ్మీర్ అనేది భారతదేశంలో అంతర్భాగమని దానిని ఎవరు విడదీయలేరని భారతదేశం ఉన్నంత రోజులు కాశ్మీర్ కూడా ఉంటుందని మతరాజకీయాల వల్లనే ఇంత విద్వేషం పెరిగిపోతుందని కాబట్టి రాజకీయ నాయకులు మత రాజకీయాలను మత విద్వేషాలను పెంచే ఆలోచనలను మానుకొని దేశ ప్రజలందరూ ఒక్కరే అని చూపే విధంగా చర్యలు చేపట్టాలని దానికి కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడు సహకారాలు అందిస్తూ ప్రజలలో మత, ప్రాంత, కుల అనే విభేదాలు లేకుండా అందరూ సమానమేన ని భావిస్తూ పనిచేస్తుందని, ప్రభుత్వాలు కూడా ఈ విధమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గోదీమీడియా అలాగే కొన్ని యూట్యూబ్ ఛానల్ అబద్ధపు ప్రచారాన్ని మానుకొని ప్రజలకు నిజమైన వార్తలను అందించి ప్రజల్లో భయం ఉందా లేకుండా చూసే బాధ్యత నైతిక హక్కు నిర్వాహకుల పైన ఉన్నదని ఇది ఒక మతం పైన చేసిన దాడిగా కాకుండా మొత్తం భారతదేశం పైన చేసిన దాడిగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, రాములు, కే వెంకటేష్, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, యువజన సమైక్య కార్యదర్శి వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, నరసింహ, శ్రీకాంత్, సామెల్, రవి, యాదయ్య, ఆశప్ప, సత్యనారాయణ, జంబు, తదితరులు పాల్గొన్నారు.

## మేడే కార్యక్రమాలను జయప్రదం చేయండి.

-ఏఐటీయూసీ మే డే పోస్టర్ ఆవిష్కరణ.




**కుత్బుల్లాపూర్,ఎప్రిల్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో నీ హమాలీ అడ్డ వద్ద నేడు 139 వ మేడే దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని కార్మికులందరూ మేడే కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుతూ మే డే పోస్టర్ ఆవిష్కరణను చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏఐటియుసి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కే స్వామి నేతృత్వం వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచమంతా కార్మికులు జరుపుకునే ఏకైక దినోత్సవం మేడే దినోత్సవం అని నేడు ప్రపంచంలోనైనా, భారతదేశంలో నైనా కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని, పనిచేసే ప్రదేశంలో సమానత్వాన్ని, కనీస వేతనాలు, పొందుతున్నారంటే అది ఆనాడు కంపెనీ యాజమాన్యాలకు వ్యతిరేకంగ, చికాగో నగరంలో 16 గంటల ఉన్న పని దినాన్ని తగ్గించాలని కోరుతూ చేసిన పోరాటం వల్లనే నేడు కార్మికులు ఇప్పుడున్న హక్కులను పొందారని కానీ నేటి పాలకులు పనిగంటల దినాన్ని తగ్గించి కార్మికుల పైన పని ఒత్తిడిని పెంచి ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని మేడే స్ఫూర్తితో ఇప్పుడున్న కార్మికులందరూ ఐక్యమత్యంగా కలిసి కార్మికుల యొక్క హక్కుల గురించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నేడు అధికారంలో ఉన్న బిజెపి ఆర్ఎస్ఎస్ మేడే దినోత్సవ యొక్క స్ఫూర్తిని వక్రీకరిస్తూ కార్మికులు తిరిగి బానిసత్వ యుగంలో నడిచిన కులవృత్తులను పెంచి పోషిస్తున్నాయని దీనివల్ల ప్రజల మధ్య అసమానతలు పెరిగే ప్రమాదం ఉందని దీనిని కార్మిక లోకం గ్రహించి మేడే స్ఫూర్తిని ప్రజలందరికీ తెలియజేసేలా మేడే కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ రావు సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి ఏఐటీయూసీ నాయకులు గుర్రప్ప, శేఖర్ రెడ్డి, జార్జ్, మహేష్, కే శ్రీనివాస్, రమేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు.

బిఎం పి ఓ శ్రీపతి బాపూ రావు.




**మంచిర్యాల జిల్లా, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మంచిర్యాల జిల్లా, జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు మండలంలోని ఇందారం, మిట్టపల్లి గ్రామ పంచాయతీ లో ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా లోని ఇండ్లను సందర్శించి పరిశీలించడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులకు మాత్రమే ఇందిరమ్మండ్లు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు .సుమన్, సాయి, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ



**ఎల్లారెడ్డిపేట ప్రతినిధి ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితె దర్శించుకున్నారు. స్వామి వారికి పూజా కార్యక్రమం పూర్తయిన అనంతరం ఆలయ అర్చకులు శాలువాతో ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను కలెక్టర్, ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఆలయ విశిష్టత, ప్రత్యేకత గురించి స్థానికులు వివరించారు. ఆలయ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామంలో ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మారుతి రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్సై ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జహీరాబాద్ ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మొగుడం పల్లి మండల పరిధిలోని దనసిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2007-08 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నాటి గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు. 19ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులు మంత్రి శేషారావ్, ముజఫర్ హుస్సేన్ చిన్న జైపాల్ సూర్యపేట రమేష్ కోట సుధాకర్ పాదాలకు నమస్కరించి ఆశీర్వచనలు తీసుకుని పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ మరియు ఉప సర్పంచ్ మల్లారెడ్డి పూర్వ విద్యార్థులు . తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్,రాఘవాపూరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్..

### – పీఏసీఎస్ సీఈఓ కి షోకాజ్ నోటీసు జారీ..?



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్,రాఘవాపూరం పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీఏసీఎస్ సీఈఓ కి షోకాజ్ నోటీసు జారీ..చేశారు కొనుగోళ్లు ఇంకా ప్రారంభం కనందుకు పీఏసీఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు కనీసం రైతులకు నిలువ, నీడ కూడా లేదని త్రాగడానికి నీళ్లు ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు రైతులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా బీఆర్ఎస్ 25వ రజతోత్సవ వేడుకలు





**ఆమనగల్లు, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్య నాయక్ ఆధ్వర్యంలో ప్రతి వార్డులో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అనంతరం, భారీ ఎత్తున వాహనాలతో వరంగల్ జిల్లాలో జరిగే పార్టీ పండుగకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరై, జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు. ఈ వేడుకలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, ఎంగలి రఘు, ఖలీల్, కమటం రాధమ్మ, వెంకటయ్య, రమేష్, ధోల్య నాయక్, హేమ్లా, పంతునాయక్, గోపి, సైదులు గౌడ్, శివ కుమార్, సోమ్లా, శ్రీకాంత్, కొమ్ము ప్రసాద్, గణేష్, యాదయ్య, గిరి, మల్యా, మల్లేష్, ఈశ్వర్, సతీష్, కిరణ్, శివ, కృష్ణ, రాజు, శంకర్, చంద్రు, రవీందర్, మణిపాల్, చక్రి, ఆనంద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలి వెళ్తున్న కార్యకర్తలు, నాయకులు



**కూకట్ పల్లి ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి ప్రతి డివిజన్ నుంచి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు వేలాదిమందిగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఆనాడు కెసిఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చారని.. 25 వసంతాల బిఆర్ఎస్ పార్టీ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని అవమానాలకు, కష్టాలకు ఎదురొడ్డి నిలిచి తెలంగాణ రాష్ట్రం సాధనే లక్ష్యంగా.. కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అంతేకాకుండా ముఖ్యమంత్రిగా ఆయన తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్ది ఆనాడు దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిపారని అనడంలో అతిశక్తి లేదని గుర్తు చేశారు. వ్యవసాయం, పారిశ్రామిక ,టెక్నాలజీ శాంతిభద్రతలు ఇలా అన్ని రంగాల్లో కూడా తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి చేసుకున్నాం.. కానీ నేడు కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాలతో అన్ని రంగాలు కుంటూ పడ్డాయని.. ఈ విషయాన్ని ప్రజలు గమనించారని తిరిగి మళ్లీ కెసిఆర్ గారికే పట్టం కట్టి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని గుర్తు చేశారు.

## మాల మానాడు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మాల మానాడు కార్యాచరణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి వెంకటేష్ నేతృత్వం వహించారు. ఉగ్రవాదులను వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేస్తూ, పెద్ద ఎత్తున కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## వెల్దండలో బిఆర్ఎస్ 25వ రజతోత్సవ వేడుకలు



**వెల్దండ, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, వెల్దండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పార్టీ జెండాను ఎగరవేశారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి పార్టీ కార్యకర్తల సమక్షంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ జెడ్పిటిసి డాక్టర్ విజితా రెడ్డి, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, జోగయ్య, చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, మాజీ ఎంపీటీసీ లింగం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిలి ఆనంద్, కే వెంకటయ్య, జంగిలి ప్రవీణ్, జంగిలి దేవదాస్, జంగిలి ప్రసాద్, మంగళగిరి సత్యం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం, వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి బిఆర్ఎస్ 25వ రజతోత్సవ సభకు వెల్దండ మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

## నాగర్‌కర్నూల్‌లో వక్ఫ్ చట్టంపై అవగాహన సదస్సు



**నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో వక్ఫ్ చట్టంపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేఎంఎం అధ్యక్షుడు అప్సర పాషా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రావు, బీజేఎంఎం జిల్లా అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమీద్, సాదిక్ పాషా, సుబ్బారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్ రెడ్డి, మాయని శ్రీశైలం, సీనియర్ నాయకుడు నాగేంద్ర, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేశ్ చారి, టౌన్ అధ్యక్షుడు రాము, టౌన్ జనరల్ సెక్రటరీ ప్రమోద్‌కుమార్, ఆఫీస్ సెక్రటరీ చందు, మహిళా నాయకురాళ్లు పద్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు. సభలో మాట్లాడిన నాయకులు వక్ఫ్ చట్టం పేద ముస్లింల ఆర్థిక అసమానతలను తొలగించి, సమాజంలో సమానత్వాన్ని పెంపొందించేందుకు సహకరిస్తుందని తెలిపారు. కొంతమంది వ్యక్తులు ఈ చట్టంపై తప్పుడు ప్రచారం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఇది ముస్లింల పక్షాన అనేక విధాలుగా ఉపయోగపడుతుందని వివరించారు. వక్ఫ్ చట్టాన్ని జేపీసీ సమావేశాల్లో విస్తృతంగా చర్చించి, అందరి ఆమోదంతో అమలు చేసిన బీజేపీ ప్రభుత్వం చర్యను ప్రశంసించారు. ఈ చట్టం అమలుతో భూభకాసురులకు ఇబ్బందులు కలుగుతాయని, కొందరు వ్యతిరేకత వ్యక్తం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## బసవేశ్వర్ జయంతికి మంత్రి దామోదరకు ఆహ్వానం

**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఈనెల 30 న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే బసవేశ్వర జయంతి కార్యక్రమానికి రావాల్సిందిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహాకు ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు.ఆదివారం హైదరాబాద్ లో బసవేశ్వరా ఉత్సవా కమిటీ చైర్మన్, ఎంపీ సురేష్ శెట్కార్, జగిత్యాలకు చెందిన ఉత్సవ కమిటీ సభ్యులు గుంటి జగదీశ్వర్ లు ఆహ్వాన పత్రిక అందజేశారు. రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

# కాసుల వేటలో అధి కారుల మాయాజాలం.




(మొదటి తరువాయి)

వాహనాలను వినియోగించకుండానే లక్షల రూపాయల ప్రభుత్వ ధనాన్ని తమ జేబుల్లోకి మళ్లించుకోవడం సర్వసాధారణంగా మారిపోయింది. తిలా పాపం తలా పిడికెడు అన్న చందంగా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ప్రజా ధనం సక్రమంగా వినియోగించబడేలా చూడాల్సిన గురుతర బాధ్యత కలిగిన విజిలెన్స్ అధికారులు మరియు రాష్ట్ర ఆడిట్ శాఖ అధికారులు సైతం ఈ విషయంలో చూసి చూడనట్టు ఉండటం వల్ల క్షేత్రస్థాయిలో అవినీతి అధికారులు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుందనీ, ప్రభుత్వం ఇలాంటి అధికారులను గుర్తించి వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులైన వాహన యజమానులు మండిపడుతున్నారు.

**వాహనాల అద్దె విషయం లో నిబంధనల బేఖాతరు**

– తేదీ 6.7.2005 న ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం అన్ని ప్రభుత్వ విభాగాలు, కార్పొరేషన్లు, సంస్థలకు సంబంధించిన కార్యాలయాలు సొంత వాహనాలు కొనుగోలు చేయడాన్ని నిషేధిస్తూ జీవో నంబర్ 170 జారీ చేసింది. అప్పటి నుండి నేటి వరకు ఈ జీవో అమలులో ఉన్నందున అన్ని ప్రభుత్వ శాఖలు అద్దె వాహనాలను వినియోగిస్తూ తమ శాఖ పనులు నిర్వహిస్తున్నాయి.

– ఈ అద్దె వాహనాల ఎంపిక, నియామకం, నెలసరి అద్దె సంబంధిత మార్గదర్శకాల పై సందేహాలను నివృత్తి చేస్తూ తేదీ 16.6.2017 న తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ సెక్రెటరీస్థాయి అధికారి సర్క్యులార్ జారీ చేయడం జరిగింది.

– జిల్లా పరిధిలో తిరిగే అధికారులకు నెలకు 2,500 కిలోమీటర్లు తిరగడానికి గాను 33,000 రూపాయల అద్దె చెల్లించడానికి అనుమతి ఇస్తారు.

– హైదరాబాద్ మెట్రోపాలిటన్ సిటీ పరిధిలో పనిచేసే అధికారులకు నెలకు 2,500 కిలోమీటర్ల పరిధి తిరగడానికి గాను 34,000 రూపాయలు అద్దె చెల్లించడానికి అనుమతి ఉంది.

– తప్పనిసరిగా టాక్సీ ప్లేట్ (పసుపు రంగు నంబరు ప్లేటు) కలిగిన వాహనాలను మాత్రమే అద్దెకి తీసుకోవాల్సి ఉంటుంది.

– వాహన యజమాని తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ మరియు బ్యాడ్జి కలిగి ఉన్న వాహనాన్ని మాత్రమే హైర్ చేసుకోవాల్సి ఉంటుంది.

–వాహన యజమాని తన వాహనానికి సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికెట్ తో పాటుగా తప్పనిసరిగా ప్రతి ఆరు నెలలకి ఒకసారి పొల్యూషన్స్ సర్టిఫికేట్, సంవత్సరానికి ఒకసారి వెహికిల్ ఇన్స్యూరెన్స్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుంది. క్షేత్రస్థాయిలో పనిచేసే చాలా మంది అవినీతి అధికారులు ప్రభుత్వం నిర్దేశించిన పై నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా తమ సొంత వాహనాలను వాడటమో, లేదా అసలు వాహనాలను వాడకుండానే తమకు తెలిసిన టాక్సీ ప్లేట్ కలిగిన వారి పేరున వాహనాల అద్దె బిల్లులు లేపుకుంటున్నారు.

**టెక్నాలజీతో అక్రమార్కుల అవినీతికి అడ్డుకట్ట**

ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీ సహకారంతో అద్దె వాహనాల వినియోగం విషయంలో అవినీతి అధికారుల అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని సాంకేతిక నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న డిజిటల్ ప్లాట్ఫామ్ మాధ్యమంగా ఈ–టెండర్ విధానంలో సులువుగా వాహనాల అద్దె ప్రక్రియ చేపట్టాలి. వాహనాల టెండర్ ను పత్రికా ప్రకటనల ద్వారా అందరికీ సమాచారం చేరవేయాలి.

– వాహనాలకు జీపీఎస్ మైక్రో చిప్ లను అమర్చడం ద్వారా వాహనం యొక్క కదలికలను, తిరిగిన దూరాన్ని ఖచ్చితత్వం తో సులువుగా మానిటర్ చేయవచ్చు.

– అధికారులు వాహనాలను అద్దె తీసుకునే ముందర తాము పనిచేస్తున్న ఆయా మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో పనిచేసే రెండు లేదా అంత కంటే ఎక్కువ శాఖల అధికారుల కమిటీతో "వాహన వినియోగ ధృవీకరణ పత్రం" ను తీసుకున్న తరువాతనే వాహనాల అద్దె డబ్బులు చెల్లించాలి.

– రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, విజిలెన్స్ శాఖ అధికారులు క్షేత్రస్థాయి లో సుడిగాలి పర్యటనలు చేపట్టాలి.

– టెలికాం మరియు జిపిఎస్ సేవలను సమన్వయం చేసుకుంటూ యాప్ ద్వారా అద్దె వాహనం తిరుగుతున్న ప్రదేశాలను అధికారి డేటా తో పోల్చి చూడటం ద్వారా అద్దె వాహనాన్ని సంబంధిత అధికారి నిజంగానే వినియోగించుకుంటున్నారా లేదా సాంకేతికంగా రుజువు చేసే అవకాశం ఉంది. ఏదేమైనా ఒక సదుద్దేశంతో ప్రభుత్వం వెచ్చిస్తున్న లక్షల రూపాయల ప్రజాధనం అవినీతి అధికారుల జేబుల్లోకి మళ్ళుతున్న విషయంపై ప్రభుత్వం ఇప్పటికైనా దృష్టి సారించి అవినీతి అధికారుల గుండెల్లో దడ పుట్టించి నిరుద్యోగులైన వాహన యజమానులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు.

## దంచేసిన ప్రతీక, మంధాన..
## శ్రీలంకపై టీమిండియా భారీ విజయం



**ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మహిళల వరల్డ్ కప్ సన్నాహాల్లో ఉన్న టీమిండియా అదరగొట్టింది. ముక్కోణపు సిరీస్‌లో ఆతిథ్య శ్రీలంక పై ఘన విజయం సాధించింది. లంక నిర్దేశించిన 148 పరుగుల ఛేదనలో ఓపెనర్లు ప్రతీకా రావల్(50 నాటౌట్), స్మృతి మంధాన(43) విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించారు. మంధాన ఔటయ్యాక హర్లీన్ డియోల్(48 నాటౌట్) సాయంతో ప్రతీకా వేగంగా ఆడి లక్ష్యాన్ని కరిగిచంది. వీళ్లిద్దరూ రెండో వికెట్‌కు 95 పరుగులు జోడించారు. ఈ ద్వయం అజేయంగా నిలవడంతో 29.4 ఓవర్లలోనే భారత్ జయభేరి మోగించింది. ముక్కోణపు వన్డే సిరీస్ తొలి మ్యాచ్‌లో భారత అమ్మాయిలు పంజా విసిరారు. ఆతిథ్య శ్రీలంకను 9 వికెట్ల తేడాతో చిత్తు చేశారు. వర్షం కారణంగా 39 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన ఆల్‌రౌండ్ షో కనబరిచింది. స్నేహ్ రానా(3–31), నల్లపురెడ్డి రని(2–26)లు లంక బ్యాటర్లను వణికించారు. ఓపెనర్ హాసినీ పెరీరా(30), కవిష దిల్హారి(25)లు రాణించినా మిగతా వాళ్లు చేతులెత్తేయడంతో లంక 148 కే ఆలౌటయ్యింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కౌర్ సేనకు ఓపెనర్లు శుభారంభం ఇచ్చారు. ప్రత్యర్థి బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న ప్రతీక్ రావల్(50 నాటౌట్), స్మృతి మంధాన(43)లు విజయానికి బలమైన పునాది వేశారు. జట్టు స్కోర్ 54 వద్ద మంధానను ఇనోకా రణవీర వెనక్కి పంపింది. అయితే.. ఆ తర్వాత హర్లీన్ డియోల్(48 నాటౌట్) విధ్వంసక బ్యాటింగ్‌తో వికెట్ తీసిన లంక ప్లేయర్ల ఉత్సాహాన్ని నీరుగార్చింది. ప్రతీకతో కలిసి ధాటిగా ఆడిన హర్లీన్ 4 ఫోర్లతో చెలరేగింది. వీళ్ల మెరుపులతో భారత జట్టు మరో 9 ఓవర్లు ఉండగానే మ్యాచ్‌ను ముగించింది.

## ముంబైను ఆపేదెవరు.. వరుసగా ఐదో విజయం.
## పంత్ సేనకు పరాభవం



**ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ టీమ్ జైత్రయాత్ర కొనసాగుతోంది. టోర్నీ ( IPL 2025) ఆరంభంలో ఇబ్బంది పడిన ముంబై ఇండియన్స్ ఆ తర్వాత అద్భుతంగా కోలుకుంది. ప్రస్తుతం అదిరే ఆటతో అదరగొడుతూ వరుసగా ఐదో విజయాన్ని అందుకుంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 54 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. బ్యాటింగ్‌లో సూర్యకుమార్ యాదవ్, రికెల్టన్ రాణించగా, బౌలింగ్‌లో బుమ్రా మెరిశాడు. వాంఖడే స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రిషభ్ పంత్ అంచనాలను తల్లకిందులు చేస్తూ ముంబై బ్యాటర్లు చెలరేగారు. ముంబై ఓపెనర్ రికెల్టన్ (58) కళ్లు చెదిరే హాఫ్ సెంచరీతో మెరుపు ఆరంభం అందించాడు. ఆ తర్వాత మిడిలార్డర్‌లో సూర్య కుమార్ యాదవ్ (54) కూడా అద్భుతమైన అర్ధశతకం సాధించాడు. దీంతో ముంబై టీమ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 215 పరుగులు చేసింది. లఖ్‌నవూ బౌలర్లలో మయాంక్ యాదవ్, ఆవేష్ ఖాన్ రెండేసి వికెట్లు పడగొట్టారు. 216 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన లఖ్‌నవూకు ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. మంచి ఫామ్‌లో ఉన్న మార్‌క్రమ్ (9) 3వ ఓవర్లోనే అవుటయ్యాడు. ఆ తర్వాత లఖ్‌నవూ టీమ్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయి ఏ దశలోనూ విజయం వైపు వెళ్లలేదు. ఆయుష్ బదోనీ (35), మిచెల్ మార్ష్ (34) మాత్రమే చెప్పుకోదగిన స్కోరు చేశారు. జస్ప్రీత్ బుమ్రా 4 వికెట్లతో లఖ్‌నవూ పతనాన్ని శాసించాడు. దీంతో లఖ్‌నవూ నిర్ణీత 20 ఓవర్లలో 161 పరుగులకు ఆలౌట్ అయింది. 54 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది.

# స్పోర్ట్స్

## గురువును దాటేసిన యార్కర్‌కింగ్.. ఐపీఎల్‌లో ఆల్‌టైమ్ రికార్డు



**ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఐపీఎల్ 18వ సీజన్‌లో ఆలస్యంగా అడుగుపెట్టిన జస్ప్రీత్ బుమ్రా( Jasprit Bumrah ) రికార్డులు బద్ధలు కొడుతున్నాడు. యార్కర్లతో బెంబేలెత్తిస్తున్న ఈ స్పీడ్‌స్టర్ ఆల్‌టైమ్ రికార్డు నెలకొల్పాడు. తనకు మెంటార్, గురువు అయిన లసిత్ మలింగ(Lasith Malinga ) ను వెనక్కి నెట్టాడీ పేస్ గుర్రం. తద్వారా ముంబై ఇండియన్స్ తరఫున అత్యధిక వికెట్ల వీరుడిగా నిలిచాడు. వాంఖడేలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో బుమ్రా ఈ ఫీట్ సాధించాడు. లక్నో ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్‌ను ఔట్ చేసి.. 171 వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. దాంతో, మలింగ రెండో స్థానానికి పడిపోయాడు. నుంచి ముంబైకి ఆడుతున్న బుమ్రా ఇన్నింగ్స్‌ల్లో మలింగ రికార్డును బ్రేక్ చేశాడు. ఐపీఎల్‌లో ముంబైకి ఆడిన బౌలర్లలో అత్యధిక వికెట్లు తీసిన వాళ్లలో స్పిన్నర్ హర్భజన్ సింగ్, కరీబియన్ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్‌లు ఉన్నారు. ప్రస్తుతం కెప్టెన్‌గా ఉన్న హార్దిక్ పాండ్యా సైతం ముంబై తరఫున 60కి పైగా వికెట్లు పడగొట్టాడు.

1. జస్ప్రీత్ బుమ్రా– 171 వికెట్లు
2. లసిత్ మలింగ –170 వికెట్లు
3. హర్భజన్ సింగ్ 127 వికెట్లు
4. మిచెల్ మెక్‌క్లెనగన్ 71 వికెట్లు
5. కీరన్ పొలార్డ్ 69 వికెట్లు
6. హార్దిక్ పాండ్యా 65 వికెట్లు